# భారత ఆర్థిక వ్యవస్థ

**1.** కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల (CPSEs) సర్వే 2015 – 16 ప్రకారం ప్రస్తుతం పని చేస్తున్న, నిర్మాణంలో ఉన్న ప్రభుత్వరంగ సంస్థల సంఖ్య ఎంత?

1) 310 2) 320 3) 210 4) 220

**2.** కేంద్ర భారీ పరిశ్రమలు, ప్రభుత్వరంగ పరిశ్రమల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఉత్పత్తి నిర్వహణలో (నిర్మాణంలో ఉన్నవి కాకుండా) ఉన్న ప్రభుత్వరంగ సంస్థల సంఖ్య ఎంత?

1) 244 2) 245 3) 246 4) 247

**3.** 2015 – 16 నాటికి కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల్లో నికర నష్టాల్లో ఉన్న సంస్థలు ఎన్ని?

1) 76 2) 77 3) 78 4) 79

**4.** 2017, ఏప్రిల్ 1 నుంచి విలీనమవుతున్న ఎస్‌బీఐ అనుబంధ బ్యాంకులను మినహాయిస్తే, కేంద్ర ప్రభుత్వరంగ బ్యాంకుల (PSBs) సంఖ్య ఎంత?

1) 24 2) 25 3) 26 4) 22

**5.** 2017, ఏప్రిల్ 1 నుంచి భారతీయ మహిళా బ్యాంకు (BMB) తో సహా ఎస్‌బీఐలో విలీనమైన అనుబంధ బ్యాంకుల సంఖ్య ఎంత?

1) 5 2) 6 3) 7 4) 8

**6.** 'ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' (1921, జనవరి 27) అనే పేరుతో ఉన్న బ్యాంకు 'స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా'గా ఏ సంవత్సరంలో మారింది?

1) 1954, అక్టోబరు 1 2) 1953, అక్టోబరు 2 3) 1955, జులై 1 4) 1956, జులై 4

**7.** 'స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' ప్రస్తుత ఛైర్‌పర్సన్ (Chairperson) ఎవరు?

1) అరుంధతి భట్టాచార్య 2) అరవింద్ పనగరియా 3) అరవింద్ సుబ్రహ్మణ్యం 4) చందా కొచ్చర్

**8.** ప్రభుత్వరంగ బ్యాంకులతో సహా (PSBs) ప్రస్తుతం భారతదేశంలో ఉన్న కమర్షియల్ బ్యాంకుల సంఖ్య ఎంత?

1) 92 2) 93 3) 94 4) 95

**9.** కిందివాటిలో ప్రైవేట్ సెక్టార్ బ్యాంకు కానిది ఏది?

1) ఇండస్‌ఇండ్ బ్యాంక్ 2) కొటక్ మహీంద్రా బ్యాంక్

3) ఎస్ బ్యాంక్ 4) కార్పొరేషన్ బ్యాంక్

**10.** కిందివాటిలో ప్రభుత్వరంగ బ్యాంకు ఏది?

1) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 2) ఐసీఐసీఐ బ్యాంక్ 3) విజయా బ్యాంక్ 4) డీసీబీ బ్యాంక్

**11.** అసోచామ్ (ASSOCHAM – The Associated Chambers of Commerce and Industry) ప్రెసిడెంట్ ఎవరు?

1) సునీల్ కనోరియా 2) జ్యోత్స్న సూరి 3) సిద్ధార్థ్ బిర్లా 4) సందీప్ జజోడియా

**12.** FICCI (Federation of Indian Chambers of Commerce and Industry) ప్రెసిడెంట్ ఎవరు?

1) సి. చంద్రమౌళి 2) పంకజ్ ఆర్. పటేల్ 3) సుశీల్ చంద్ర 4) నజీబ్ షా

**13.** CII (Confederation of Indian Industry) ప్రెసిడెంట్ ఎవరు?

1) అజయ్ త్యాగి 2) హర్షకుమార్ భన్వాలా 3) డాక్టర్ నౌషద్ ఫోర్బ్స్ 4) కిషోర్ కరాట్

**14.** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (LIC) ఛైర్మన్ ఎవరు?

1) పహ్లాజ్ నిహ్లానీ 2) రఘువీర్ సింగ్ 3) కర్నాల్ సింగ్ 4) వి.కె. శర్మ

**15.** గ్లోబల్ ఫైనాన్షియల్ ఇంటెగ్రిటీ (GFI) నివేదిక ప్రకారం (2004 – 13) ప్రపంచంలో అత్యధికంగా నల్లధనాన్ని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న దేశం ఏది?

1) ఇండియా 2) చైనా 3) మెక్సికో 4) రష్యా

**16.** GFI నివేదిక ప్రకారం ఇతర ప్రాంతాలకు నల్లధనాన్ని తరలించే విషయంలో ప్రపంచంలోనే భారతదేశం ఎన్నో స్థానంలో ఉంది?

1) 1వ 2) 2వ 3) 3వ 4) 4వ

**17.** డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఇండియా విజన్ – 2020 డాక్యుమెంట్ రూపకల్పనకు ఛైర్మన్‌గా వ్యవహరించింది ఎవరు?

1) డాక్టర్ వై.ఎస్. రాజన్ 2) ఎ.పి.జె. అబ్దుల్ కలాం 3) నటరాజన్ 4) చిదంబరం

**18.** 'ఇండియా 2020: ఎ విజన్ ఫర్ ది న్యూ మిలీనియం' పుస్తక రచనకు ఎ.పి.జె. అబ్దుల్ కలాంతోపాటు సహ రచయితగా వ్యవహరించింది ఎవరు?

1) నటరాజన్ 2) సి. రంగరాజన్ 3) రఘురామ్ పి.రాజన్ 4) డాక్టర్ వై.ఎస్. రాజన్

**19.** 'ఇండియా విజన్ – 2020' ని తయారు చేసిన కమిటీ ఏది?

1) ఎస్.సి. గుప్తా కమిటీ 2) మల్హోత్రా కమిటీ 3) నరసింహం కమిటీ 4) పంత్ కమిటీ

**20.** 'జానకీరామ్ కమిటీ' దేనికి సంబంధించింది?

1) బ్యాంక్ సంస్కరణలు 2) ఇన్సూరెన్స్ సంస్కరణలు

3) సెక్యూరిటీ స్కామ్ 4) టెలికాం స్కామ్

**21.** కిందివాటిలో కంపెనీలు, ఎంఆర్‌టీపీ చట్టం రూపకల్పనతో సంబంధం ఉన్న కమిటీ ఏది?

1) రాజిందర్ సచార్ కమిటీ 2) జ్యోతి బసు కమిటీ

3) సావంత్ కమిటీ 4) భానుప్రతాప్ కమిటీ

**22.** ఖాయిలా (sick) పరిశ్రమలపై నియమించిన కమిటీ ఏది?

1) మషేల్కర్ కమిటీ 2) భూతలింగం కమిటీ

3) ఓంకార్ గోస్వామి కమిటీ 4) కేల్కర్ కమిటీ

**23.** 'భానుప్రసాద్ కమిటీ' కింది ఏ రంగానికి సంబంధించింది?

1) పరిశ్రమలు 2) వ్యవసాయం 3) సేవలు 4) విదేశీ వ్యాపారం

**24.** కిందివాటిలో ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణకు నియమించిన కమిటీ ఏది?

1) నరేష్ చంద్ర కమిటీ 2) చక్రవర్తి కమిటీ

3) జి.వి. రామకృష్ణ కమిటీ 4) పి.సి. హోతా కమిటీ

**25.** భారతదేశంలో ప్రథమ అతిపెద్ద 'క్రెడిట్ రేటింగ్' ఏజెన్సీ ఏది?

1) CRISIL 2) CARE 3) ONICRA 4) ICRA

**26.** ప్రపంచంలో అతిపెద్ద క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఏది?

1) Fitch 2) Standard & Poor's

3) SMERA 4) ICRA

27. భారతదేశ ప్రథమ క్రెడిట్ సమాచార కంపెనీ (CIC) ఏది?

1) CARE 2) CRISIL 3) ICRA 4) CIBIL

28. 74వ రౌండ్ NSSO (National Sample Survey Office) సర్వే 2016 దేనిపై దృష్టి కేంద్రీకరించింది?

1) వ్యవసాయరంగ డేటా 2) పరిశ్రమలరంగం డేటా 3) సేవలరంగం డేటా 4) నిరుద్యోగుల డేటా

29. రక్షణ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (FDI's) ఎంత శాతం అనుమతిస్తున్నారు?

1) 49% 2) 51% 3) 74% 4) 100%

30. కిందివాటిలో చమురు/ గ్యాస్ క్షేత్రాలను సూచించే ప్రాంతాలు ఏవి?

1) కాంబే, కచ్ (గుజరాత్) 2) కృష్ణా గోదావరి బేసిన్ (ఆంధ్రప్రదేశ్)

3) ముంబయి ఆఫ్‌షోర్ (మహారాష్ట్ర) 4) అన్నీ

31. కిందివాటిలో భారతదేశంలో అత్యధికంగా లభించే (Mineral) ఖనిజ వనరు ఏది?

1) బొగ్గు 2) ఇనుప ఖనిజం 3) మాంగనీస్ 4) మైకా

32. ప్రపంచంలో అత్యధికంగా భారతదేశంలో లభిస్తున్న థోరియం నిల్వలు కింది ఏ రాష్ట్రంలో ఉన్నాయి?

1) ఆంధ్రప్రదేశ్ 2) బిహార్ 3) ఝార్ఖండ్ 4) కేరళ తీరప్రాంతం

33. బైరటీస్ గనుల లభ్యతలో ప్రపంచంలో భారతదేశ స్థానం ఎంత?

1) 1వ 2) 2వ 3) 3వ 4) 4వ

34. సర్ విలియం అక్‌వర్త్ కమిటీ సిఫారసులను అనుసరించి రైల్వే బడ్జెట్‌ను ఎప్పటి నుంచి విడిగా చూపిస్తున్నారు?

1) 1920 2) 1922 3) 1924 4) 1927

35. 92 సంవత్సరాల నుంచి విడిగా ప్రకటిస్తున్న రైల్వే బడ్జెట్ ఏ ఆర్థిక సంవత్సరం నుంచి సాధారణ బడ్జెట్‌లో విలీనమైంది?

1) 2014 – 15 2) 2015 – 16 3) 2016 – 17 4) 2017 – 18

36. అత్యంత వేగవంతమైన గతిమాన్ ఎక్స్‌ప్రెస్‌ను కింది ఏయే ప్రాంతాల మధ్య నడుపుతున్నారు?

1) న్యూదిల్లీ – ఆగ్రా 2) న్యూదిల్లీ – భోపాల్

3) ముంబయి – న్యూదిల్లీ 4) న్యూదిల్లీ – కాన్పూర్

37. ప్రపంచంలో అత్యంత వేగంగా నడిచే రైలు ఏ దేశంలో ఉంది?

1) షాంఘై మాగ్లెవ్ (చైనా) 2) AGV Italo (ఇటలీ)

3) సీమెన్స్ Velaro (స్పెయిన్) 4) Alstom యూరోడుప్లెక్స్ (ఫ్రాన్స్)

38. భారతదేశ అత్యంత ధనిక నగరాల జాబితాలో హైదరాబాద్ ఎన్నో స్థానంలో ఉంది?

1) 1వ 2) 2వ 3) 5వ 4) 6వ

39. భారతదేశ అత్యంత ధనిక నగరాల జాబితాలో 10వ స్థానంలో ఉన్న నగరం ఏది?

1) సూరత్ 2) విశాఖపట్నం 3) అహ్మదాబాద్ 4) పుణె

40. భారతదేశంలో నివాసయోగ్యమైన పెద్ద నగరాల జాబితాలో ప్రథమ స్థానంలో ఉన్న నగరం ఏది?

1) ముంబయి 2) న్యూదిల్లీ 3) హైదరాబాద్ 4) కోల్‌కతా

41. కిందివాటిలో పారిశ్రామికోత్పత్తి సూచికలో ఎనిమిది కీలక (Core) రంగాలకు సంబంధించనిది ఏది?

1) బొగ్గు 2) సిమెంట్ 3) విద్యుత్ 4) ఆటోమొబైల్

**42.** పారిశ్రామికోత్పత్తి సూచిక (IIP) లో ఎనిమిది కీలక (Core) రంగాల భారత్వం (Weightage) ఎంత?

1) 38% 2) 39% 3) 40% 4) 28%

**43.** పారిశ్రామికోత్పత్తి సూచిక (IIP)కు ప్రస్తుత ఆధార సంవత్సరం ఏది?

1) 1993 – 94 2) 2004 – 05 3) 1998 – 99 4) 2011 – 12

**44.** టోకు ధరల సూచిక (WPI) ఆధారిత ద్రవ్యోల్బణ లెక్కింపులో కిందివాటిలో పరిగణనలోకి తీసుకునేవి ఏవి?

1) ప్రాథమిక వస్తువులు 2) ఇంధనం, శక్తి

3) తయారీరంగ వస్తువులు 4) అన్నీ

**45.** కిందివాటిలో తయారీరంగ వస్తు విభాగంలోకి వచ్చేవి?

1) రసాయనాలు, రసాయన ఉత్పత్తులు

2) యంత్రాలు, యంత్ర పరికరాలు

3) వస్త్ర పరిశ్రమ

4) అన్నీ

**46.** పారిశ్రామికోత్పత్తి సూచిక (IIP) లో అత్యధిక భారత్వం ఇస్తున్న విభాగం ఏది?

1) గనుల రంగం 2) విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా

3) తయారీ రంగం 4) నిర్మాణ రంగం

**47.** 'నూతన వ్యవసాయ విధానం' ద్వారా వ్యవసాయ రంగంలో సాధించాలనుకున్న వృద్ధిరేటు ఎంత?

1) జీడీపీలో 4% 2) జీడీపీలో 5%

3) జీడీపీలో 6% 4) జీడీపీలో 2%

**48.** కోశ బాధ్యత, బడ్జెట్ నిర్వహణ (FRBM Act) చట్టాన్ని ఏ సంవత్సరంలో చేశారు?

1) 2002 2) 2003 3) 2004 4) 2005

**49.** 14వ ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం అత్యధిక రెవెన్యూలోటుతో ఉన్న 11 రాష్ట్రాల్లో అత్యధిక వాటా పొందుతున్న రాష్ట్రం ఏది?

1) ఆంధ్రప్రదేశ్ 2) హిమాచల్ ప్రదేశ్ 3) నాగాలాండ్ 4) జమ్మూకశ్మీర్

**50.** అత్యధిక రెవెన్యూ లోటున్న 11 రాష్ట్రాల్లో 3వ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?

1) పశ్చిమ్ బంగ 2) నాగాలాండ్

3) ఆంధ్రప్రదేశ్ 4) హిమాచల్ ప్రదేశ్

**51.** 14వ ఆర్థిక సంఘం వివిధ రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నిధుల కేటాయింపులో అనుసరిస్తున్న ఫార్ములా ఏది?

1) 2011 జనాభా ప్రకారం 10% Weightage

2) అటవీ ప్రాంతం (Forest cover) (50% Weightage)

3) కోశ సామర్థ్యం లేదా ఆదాయ అంతరం (50% weightage)

4) పైవన్నీ

**52.** హిందుమహాసముద్ర తీరప్రాంత దేశాలతో కూడిన Indian Ocean Rim Association (IRDA) సభ్యదేశాల సంఖ్య ఎంత?

1) 21 2) 22 3) 23 4) 24

**53.** ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో (PPP) ప్రథమ రైల్ కోచ్ ఫ్యాక్టరీని ఎక్కడ ఏర్పాటు చేశారు? (భారతదేశంలో ఇది 4వది).

1) ఆంధ్రప్రదేశ్ 2) కేరళ

3) కర్ణాటక 4) పశ్చిమ్ బంగ

**54.** ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను (RRBs) సంబంధిత ప్రాయోజిత బ్యాంకుల్లో విలీనం చేయాలని ప్రతిపాదించిన కమిటీ ఏది?

1) కేల్కర్ కమిటీ 2) చక్రవర్తి కమిటీ

3) ఎ.ఎం. ఖుస్రో కమిటీ 4) నరసింహం కమిటీ

## జవాబులు

1-2; 2-1; 3-3; 4-4; 5-1; 6-3; 7-1; 8-2; 9-4; 10-3; 11-4; 12-2; 13-3; 14-4; 15-2; 16-4; 17-2; 18-4; 19-1; 20-3; 21-1; 22-3; 23-2; 24-3; 25-1; 26-2; 27-4; 28-3; 29-4; 30-4; 31-1; 32-4; 33-2; 34-3; 35-4; 36-1; 37-1; 38-3; 39-2; 40-3; 41-4; 42-1; 43-2; 44-4; 45-4; 46-3; 47-1; 48-2; 49-4; 50-3; 51-4; 52-1; 53-2; 54-3.

**రచయిత: దాడి నారాయణరావు**

www.eenadupratibha.net
www.eenadupratibha.net